بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 20.09.2019 (Telugu)**

## ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప బద్రి అనుచరులైన హజ్రత్ ఉబాదహ్ బిన్ సామిత్ రజియల్లాహు అన్‌హు సద్గుణముల విశ్వాసభరిత ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 20.09.2019 తేదీన - మస్‌జిద్ బైతుల్ ఫుతూహ్, మోర్డన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. బద్రి అనుచరులలో నేడు మొదటగా హజ్రత్ యజీద్ బిన్ రుఖైష్ గురించి ప్రస్తావింతును. హజ్రత్ యజీద్ బదర్, ఉహద్, ఖందక్‌తో ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. హజ్రత్ యజీద్ బదర్ యుద్ధములో తై తెగలోని ఒక వ్యక్తి అమర్ బిన్ సుఫ్యాన్‌ను హతమార్చిరి. హజ్రత్ యజీద్ యమామా యుద్ధము రోజున హిజ్రి 12వ సం॥లో అమరులైరి. ఈ యుద్ధము కొన్ని వివరాలు ఇట్లు గలవు.

యమామ యుద్ధము హజ్రత్ అబూబకర్ ఖిలాఫత్ హయాంలో హిజ్రి 11వ సం॥లో యమామ అనే ప్రాంతమున జరిగినది. హజ్రత్ అబూబకర్ ఇక్రమ బిన్ అబూజహల్ నాయకత్వములో ముసైలమాను ఎదురించుటకు ఒక సైన్యమును పంపిరి. వారి వెనుక వారి సహాయము కొరకు హజ్రత్ షర్‌హబీల్ బిన్ హసన నాయకత్వములో మరో సైన్యమును పంపిరి. ఏదో ఒక కారణము వలన హజ్రత్ షర్‌హబీల్ చేరకముందే హజ్రత్ ఇక్రమ ముసైలమాతో యుద్ధము మొదలు పెట్టిరి. కాని ముసలమాతో వీరు ఓడిపోయిరి. ఈ సంఘటన సమాచారము హజ్రత్ షర్‌హబీల్‌కు అందినప్పుడు వారు అక్కడే ఆగిపోయిరి. హజ్రత్ ఇక్రమ తన పూర్తి వివరాలు హజ్రత్ అబూబకర్‌నకు వ్రాసి పంపిరి. హజ్రత్ అబూబకర్ వారికిట్లు సమాధానము పంపిరి. మీరు మదీనాకు తిరిగి రాకూడదు. మీరు వచ్చినచో ప్రజలలో అధైర్యం ఏర్పడును. తమ సైన్యమును తీసుకొని అమ్మాన్ ప్రజలు, ముహ్‌రా తిరుగుబాటు దారులతో యుద్ధము చేయుము. అనంతరం యెమెన్, హజ్రెమౌత్‌లోని తిరుగుబాటుదారులతో యుద్ధము చేయుము. హజ్రత్ అబూబకర్ హజ్రత్ షరహబీల్‌కు ఇట్లు వ్రాసిరి. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ వచ్చేంత వరకు నువ్వు తన చోటనే ఆగిపో. హజ్రత్ ఖాలిద్‌ను ముసలమా కజ్జాబ్‌ను ఎదురించుటకు హజ్రత్ అబూబకర్ పంపిరి. వారి వెంట పెద్ద సంఖ్యలో ముహాజిర్లు, అన్సార్‌లను కూడ పంపిరి. అన్సార్‌కు హజ్రత్ సాబిత్ బిన్ ఖైస్ నాయకులు కాగా ముహాజిర్లకు హజ్రత్ అబూహుజైఫా, హజ్రత్ జైద్ బిన్ ఖత్తాబ్ నాయకులుగా నియమించబడిరి. హజ్రత్ ఖాలిద్ చేరుకోక ముందే హజ్రత్ షర్‌హబీల్ ముసైలమా కజ్జాబ్‌తో యుద్ధము చేసి పరాజితులైరి. హజ్రత్ ఖాలిద్ కొరకు హజ్రత్ సులైత్ నాయకత్వములో మరో సైన్యమును హజ్రత్ అబూబకర్ పంపించిరి. తద్వారా వారిపై వెనుక నుండి ఎవరు దాడి చేయుటకు అవకాశముండదు. ఈ యుద్ధములో ముస్లిముల సంఖ్య 13 వేలు వుండెను. ముసైలమా సైన్యపు సంఖ్య 40 వేలు అని చెప్తుంటారు. హజ్రత్ ఖాలిద్ సమీపమునకు చేరుకున్నారని ముసలైమాకు తెలియగానే అతడు అఖ్‌రబా అనే చోట తన గుడారము వేసుకొని, ప్రజలను తన సహాయమునకు పిలిపించుకొనెను. ప్రజలు పెద్ద సంఖ్యలో అతని వద్దకు వచ్చిరి. ఇంతలోనే ముజాఅ బిన్ మురారహ్ ఒక బృందముతో బయటకు వచ్చెను. ముస్లిములు అతణ్ణి, అతని సహచరులను పట్టుకొనిరి. హజ్రత్ ఖాలిద్ అతని సహచరులను హతమార్చి అతణ్ణి మాత్రము బంధించిరి. ఎందుకనగా బనూ హనీఫా తెగలో అతనికి చాలా గౌరవముండెను. ముసైలమా కుమారుడు షర్‌హబీల్ బనూ హనీఫాను రెచ్చగొడుతూ నేడు ధైర్యము చూపించవలసిన దినము అని అనెను. నేడు మీరు ఓడిపోయినచో మీ స్త్రీలు బానిసలుగా బంధించబడుదురు. కావున నేడు మీరు మీ గౌరవము, మర్యాద కొరకు పూర్తి సాహసముతో యుద్ధము చేసి తమ స్త్రీల గౌరవమును కాపాడుకోండి. ఈ రకంగా యుద్ధము మొదలైనది. ముహాజిర్ల పతాకము హజ్రత్ సాలిమ్ మౌలా హుజైఫా చేతిలో యుండెను. అంతకు ముందు అది అబ్దుల్లాహ్ బిన్

హఫస్ వద్ద వుండెను. కాని వారు అమరులైరి. అన్సార్‌ల పతాకము హ్రజత్ సాబిత్ బిన్ ఖైస్ వద్ద వుండెను. భీకర యుద్ధము జరిగినది. ఇటువంటి యుద్ధమును ముస్లిములు ఎన్నడు చూడలేదు. ఈ యుద్ధములో ముస్లిములు ఓటమికి గురైరి. హ్రజత్ ఖాలిద్ బంధించిన ముజాఅను విడిపించుకొనుటకు బనూ హనీఫా ప్రజలు ముందుకు వచ్చిరి. వారు హ్రజత్ ఖాలిద్ బిన్ వలీద్ గుడారము వైపునకు వచ్చిరి. ఆ గుడారములో హ్రజత్ ఖాలిద్ సతీమణి వుండిరి. వారు హ్రజత్ ఖాలిద్ సతీమణిని హతమార్చదలచిరి. నేను ఆమెకు ఆశ్రయమిచ్చినానని చెప్పి హత్య చేయకుండా ముజాఅ వారిని నిలువరించెను. పురుషులపై దాడి చేయాలని వారికి సూచించగా వారు గుడారమును పడవేసి వెళ్ళి పోయిరి. యుద్ధము మరల ప్రారంభమైనది. బనూ హనీఫా ప్రజలు భీకరంగా దాడి చేయుచుండిరి. ఆ రోజు ఒకసారి ముస్లిములకు పై చేయి లభించగా మరో సారి అవిశ్వాసులకు పై చేయి లభించుచుండెను. ఈ యుద్ధములో హ్రజత్ సాలిమ్, హ్రజత్ అబూహుజైఫా, హ్రజత్ జైద్ బిన్ ఖత్తాబ్ వంటి గౌరవనీయ అనుచరులు అమరులైరి. ముస్లిముల ఈ పరిస్థితిని చూసి ఇబ్బందులను అంచనా వేయుటకు, ఎక్కడి నుండి ముస్లిములపై దాడి జరగుతుందో తెలుసుకొనుటకు హ్రజత్ ఖాలిద్ ప్రతి తెగను విడదీసిరి. ఇదే విధంగా యుద్ధములో కూడ వరుసలను విడదీసి నిలబెట్టిరి. నేడు మాకు సిగ్గు కలుగుతుంది, మన పరిస్థితి ఏమాత్రం బాగుగా లేదని ముస్లిములు అభిప్రాయపడిరి. ముస్లిముల కొరకు ఇంత కంటే ఇబ్బందికర దినము మరొకటి లేకుండెను. ముసైలమా ఇప్పటి వరకు తన గుడారములో వుంటూ అవిశ్వాసుల యుద్ధము కొరకు కేంద్రముగా వుండెను. ఇతణ్ణి హతమార్చనిదే ఈ యుద్ధము ముగియదని హ్రజత్ ఖాలిద్ భావించిరి. కావున హ్రజత్ ఖాలిద్ ముందుకు వెళ్ళి 'యా ముహమ్మద్! అని నినాదాలు చేయడం మొదలు పెట్టిరి. కావున మైదానములో వచ్చిన ప్రతి ఒక్కడు హతమయ్యెను. ముసైలమాను హ్రజత్ ఖాలిద్ పిలిచిరి. కాని అతడు ముందుకు రాక, పారిపోయి ఒక తోటలో తన అనుచరులతో సహా ఆశ్రయము తీసుకొని, తోట ద్వారము మూసి వేసెను. ముస్లిములు ఆ తోటను చుట్టుముట్టిరి. ఒక ఉపాయముతో ముస్లిములు తోట తలుపు తెరిచి లోనికి ప్రవేశించిరి. అనంతరం భీకర యుద్ధము సంభవించెను. వహ్షీ అను వ్యక్తి ముసైలమాను హతమార్చెను. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం చిన్నాన హ్రజత్ హంజను హమతార్చిన వ్యక్తి పేరే వహ్షీ. ఈ యుద్ధములో ముస్లిముల తరపున ఆరు వందలకు పైగా ముహాజిరుల్ల, అన్సార్ అమరులైరి. బనూ హనీఫా వారు ఆఖ్రబా మైదానములో ఏడు వేల మంది, తోటలో మరో ఏడు వేల మంది, పారిపోవుచున్న ఏడు వేల అవిశ్వాసులను వెంబడించి ముస్లిములు హమతమార్చిరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ మఖ్‌రమహ్. వీరు ఆరంభములోనే ఇస్లాం స్వీకరించిరి. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ మఖ్‌రమహ్ రెండు సార్లు ప్రస్థానము చేయు అనుగ్రహము పొందిరి. అనగా ఒకటి ఎబిసీనియా వైపు మరొకటి మదీనా వైపు. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ మఖరమహ్ బదర్ యుద్ధముతో పాటు అనంతరం జరిగిన యుద్ధములన్నిటిలో పాల్గొనిరి. బదర్ యుద్ధము సమయమున వారి వయసు 30 సం॥లుండెను. హ్రజత్ అబూబకర్ ఖిలాఫత్ హయాంలో యమామ యుద్ధములో అమరులైరి. అప్పుడు వారి వయసు 41 సం॥లుండెను. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ మఖ్‌రమహ్ అమరత్వము కొరకు తీవ్రమైన కోరిక కలిగి వుండిరి. నా శరీరములోని ప్రతి జోడున అల్లాహ్ మార్గములో గాయము కానంతవరకు నాకు మరణము ఇవ్వకుమని వారు దుఆ చేసేవారు. కావున యమామ యుద్ధములో వారి జోడులలో గాయాలైనందుకు వారు అమరులైరి. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ మఖ్‌రమహ్ చాలా ప్రార్థనలు చేసేవారు. యవ్వనములో కూడ చాలా ప్రార్థనలు చేసేవారు. హ్రజత్ ఇబ్నె ఉమర్ ఇట్లు ఉల్లేఖించిరి. యమామ యుద్ధము సంభవించిన సం॥లో నేను హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ మఖ్‌రమహ్, హ్రజత్ అబూహుజైఫా విడిపించిన బానిస హ్రజత్ సాలిమ్ కలిసి వుంటిమి. మేము ముగ్గురము సైన్య మేకలను వంతులవారీగా మేపేవారము. యుద్ధము మొదలైన రోజు మేకలను మేపే వొంతు నాది. నేను మేకలను మేపుకొని రాగా హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ మఖ్‌రమహ్‌ను యుద్ధ మైదానములో క్షతగాత్రునిగా పడి వున్నట్లు చూచితిని. కావున నేను వారి వద్ద ఆగగా వారిట్లనిరి. ఓ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్! ఉపవాసకులు ఉపవాసము ముగించిరా? అవునని నేను చెప్పగా ఈ కుండలోని కొన్ని నీళ్ళు నాకు కూడ ఇవ్వు నేను కూడ ఉపవాసము ముగించాలి అని అనిరి. కనుక నేను నీళ్ళు తెచ్చుటకు వెళ్ళి తిరిగి రాగా వారు చని పోయి వుండిరి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హ్రజత్ అమర్ బిన్ మాబద్. బదర్, ఉహద్, ఖందక్‌తో పాటు

ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. హజ్రత్ అమర్ బిన్ మాబద్ హునైన్ యుద్ధము రోజున వీరత్వముతో యుద్ధము చేసిన వంద అనుచరులలో ఒకరిగా నిలిచిరి. ఆయా అనుచరుల ఆహారమునకు అల్లాహ్ తఆలా బాధ్యత తీసుకొనెను. వీరే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట నిలిచిరి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ నూమాన్ బిన్ మాలిక్. వీరిని నూమాన్ బిన్ ఖౌఖల్ అని కూడ అంటారు. హజ్రత్ నూమాన్ బిన్ మాలిక్ నడకలో కొంచెం కుంటితనముండెను. వీరు అన్సార్ తెగ ఖజ్రజ్‌లోని బనూ ఘనమ్ శాఖకు చెందినవారు. హజ్రత్ నూమాన్ బిన్ మాలిక్ బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి. వీరు ఉహద్ యుద్ధములో అమరులైరి. ఉహద్ యుద్ధము కొరకు బయలు దేరుచున్నప్పుడు ఓ రసూలుల్లాహ్! నేను స్వర్గములో తప్పక ప్రవేశిస్తానని హజ్రత్ నూమాన్ బిన్ మాలిక్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అనిరి. ఎలా? అని వారు సల్లల్లాహు అలైహి వసల్లం అడిగిరి. అల్లాహ్ తఆలా తప్ప మరెవరు ఆరాధనకు అర్హులు లేరని, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తఆలా ప్రవక్త అని నేను సాక్ష్యమిచ్చుచున్నాను. నేను యుద్ధ మైదానము నుంటి ఎట్టి పరిస్థితిలో పారిపోను. నువ్వు చెప్పినది నిజమే అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదులిచ్చిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా అతని దుఆను ఆమోదించెను. అతను స్వర్గములో నడుస్తున్నట్లు నేను చూచితిని. అతనిలో ఎలాంటి కుంటితనము లేదా బెరుకు లేకుండెను. హజ్రత్ జాబిర్ ఇట్లు ఉల్లేఖించిరి. ఒకసారి నూమాన్ బిన్ ఖౌఖల్ మస్జిద్‌లో ప్రవేశించగా అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జుమా ఖుత్బా వెల్లడించుచుండిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ నూమాన్! నువ్వు రెండు రకాతులు సంక్షిప్తముగా సలుపుము. అనంతరం వారిట్లనిరి. మీలో ఎవరైనా వచ్చినప్పుడు ఇమామ్ ఖుత్బా వెళ్ళడించుచున్నచో సంక్షిప్తముగా రెండు రకాతులు సలుపవలను.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ ఖుబైబ్ బిన్ అది అన్సారి. హజ్రత్ ఖుబైబ్ బిన్ అది అన్సారి బదర్ యుద్ధములో పాల్గొనిరి. వారు ఈ యుద్ధములో హారిస్ బిన్ ఆమిర్‌ను హతమార్చిరి. బదర్ యుద్ధములో సైనికుల సామాగ్రికి వీరు పర్యవేక్షకులుగా వుండిరి. హిజ్రి 4వ సం॥లో సంభవించిన రజీ సంఘటనలో హజ్రత్ ఖుబైబ్ బిన్ అది కూడ వుండిరి. బుఖారిలో రజీ సంఘటన వివరాలిట్లు ప్రస్తావించబడినవి. పరిస్థితులను తెలుసుకొనుటకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పది మందితో కూడిన ఒక బృందమును పంపించిరి. ఆసిమ్ బిన్ సాబిత్ అన్సారీని వీరికి నాయకునిగా నియమించిరి. వీరు బహ్‌దా ప్రాంతమునకు చేరుకోగా వీరి గురించి ఎవరో ఒకరు బనూ లిహ్యాన్‌కు సమాచారమందించిరి. ఈ విషయము తెలుసుకొని బనూ లిహ్యాన్‌కు చెందిన సుమారు రెండు వందల మంది బయలు దేరిరి. వీరందరు విళ్ళుకారులే. వీరి అడుగుజాడలను అనుసరించుచు వారి వెనుక వెళ్ళిరి. ఆసిమ్, వారి సహచరులు వీరిని వచ్చుచుండగా చూచి ఒక పర్వతమునెక్కి, ఆశ్రయము తీసుకొనిరి. వారు వీరిని చుట్టుముట్టి ఇట్లనిరి. క్రిందికి దిగి తమను తాము అప్పగించుకోండి. మేము మీలోని ఎవ్వరిని హత్య చేయమని వాగ్దానము చేయుచున్నాము. అవిశ్వాసుని వాగ్దానము వలన నేను క్రిందికి దిగను. ఓ అల్లాహ్! తన సందేశహరునికి మా గురించి సమాచారమందించుమని వారు దుఆ చేసిరి. కనుక అవిశ్వాసులు బాణములు విసిరి ఆసిమ్‌తో పాటు ఏడుగురిని హతమార్చిరి. దీనిని చూచి వాగ్దానమును నమ్మి ముగ్గురు క్రిందికి వచ్చిరి. వీరిలో ఖుబైబ్ అన్సారి. ఇబ్నె దస్నా, మరొకరుండిరి. వీరు రాగానే అవిశ్వాసులు వీరిని కట్టి వేసిరి. ఇది మొదటి మోసమని మూడవ వ్యక్తి అనెను. అల్లాహ్ ప్రమాణముగా! నేను మీతో వెళ్ళను. అమరులైన వారిలోనే నాకు సంతృప్తి కలిగించే ఆదర్శము గలదు. అతణ్ణి తీసుకెళ్ళాలని చాలా ప్రయత్నించిరి కాని విఫలమైరి. ఇలా తోపులాట జరిగిన తర్వాత అతణ్ణి వారు హతమార్చిరి. ఖుబైబ్, ఇబ్నె దస్నాను తీసుకెళ్ళి మక్కాలో విక్రయించిరి. ఖుబైబ్‌ను బనూహారిస్ బిన్ అమర్ బిన్ నౌఫల్ బిన్ అబ్దె మనాఫ్ కొనగోలు చేసెను. ఖుబైబ్ వారి వద్ద ఖైదీగా వుండిరి. హారిస్ కుమార్తె ఇట్లనిరి. ఖుబైబ్ ఖైదీగా వుండగా ఒక రోజు చిన్న కత్తి అడిగెను. కనుక ఆమె కత్తి ఇచ్చెను. అప్పుడు నాకు తెలియకుండానే నా కుమారుడు ఖుబైబ్ వద్దకు వెళ్ళిపోయెను. బాలున్ని ఖుబైబ్ తన తొడపై కూర్చబెట్టుకొనిరి. ఈ దృశ్యమును చూచి నేను చాలా భయాందోళనకు గురైతిని. నా ముఖము చూచి నా ఆందోళనను ఖుబైబ్ పసిగట్టిరి. నేను బాలున్ని చంపుతానని నువ్వు భయపడుచున్నావా? నేనలా చెయ్యను. ఖుబైబ్ కంటే ఉత్తముడైన ఖైదీని నేనెన్నడు చూడలేదని హారిస్ కుమార్తె చెప్పేవారు. అల్లాహ్ ప్రమాణముగా! నేను ఒక రోజు వారిని చూడగా అంగూర

ఫలముల గుచ్ఛము వారి చేతిలో వుండెను. వారు దాని నుండి అంగూరములు తినుచుండిరి. అప్పుడు వారు గొలుసులతో బంధించబడి వుండిరి. ఆ రోజులలో మక్కాలో ఎలాంటి ఫలములు లేకుండెను. ఇది అల్లాహ్ తఆలా తన తరపున ఖుబైబ్‌కు అందించిన ఆహారమని ఆమె చెప్పకునేది. వారిని హతమార్చుటకు హరమ్ నుండి బయటికి తీసుకెళ్ళినప్పుడు రెండు రకాతులు నమాజ్ చేసుకొనుటకు నాకు అవకాశమివ్వండని ఖుబైబ్ అనిరి. వారు అనుమతించగా వారు రెండు రకాతులు నమాజ్ చదివిరి. అనంతరం వారు తన అల్లాహ్‌తో దుఆ చేయుచు ఇట్లనిరి. ఓ అల్లాహ్! వీరిని ఒక్కొక్కరిగా హతమార్చుము. అనంతరం వారు చదివిన ఒక పంక్తి అనువాదము ఇట్లు గలదు. ముస్లిం అయిన స్థితిలో నేను మరణించుచున్నాను. కనకు అల్లాహ్ కొరకు ఎటు పడుదునోనని నాకు ఆందోళన లేదు. నేనిలా పడిపోవుట అల్లాహ్ తఆలా కొరకే అయినందున అతడు కోరినచో ముక్కలు చేయబడిన శరీరములోని జోడులకు శుభము కలిగించవచ్చును.

చివరికి హారిస్ కుమారుడు అఖ్బా హజ్రత్ ఖుబైబ్‌ను హత్య చేసెను. ఇలా బంధించి చనిపోయే ప్రతి ముస్లిం కొరకు రెండు రకాతులు నమాజ్ చదివే ఆచారమును మొదలు పెట్టినది హజ్రత్ ఖుబైబే. హజ్రత్ ఖుబైబ్ హతమార్చబడినప్పుడు వారిట్లు కూడ దుఆ చేసిరి. ఓ అల్లాహ్! నీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వరకు సలాం పంపించుటకు నాకెలాంటి దారి లేదు. నువ్వు స్వయంగా వారు సల్లల్లాహు అలైహి వసల్లంనకు నా తరపున సలాం అందించుము. హత్య చేయబడుటకు హజ్రత్ ఖుబైబ్ గద్దె ఎక్కించబడినప్పుడు మరల వారిట్లు దుఆ చేసిరి. اللھم احصھم عددا واقتلھم بددا అనగా ఓఅల్లాహ్! వీరిని లెక్కించుము. అనంతరం వీరిని ఏర్చికూర్చి హతమార్చుము అను దుఆను ఒక అన్యారాధకుడు వినగానే భూమిపై పడుకొనెను. ఇంకా ఒక్క సంవత్సరము గడవకముందే భూమిపై పడుకున్న వ్యక్తి తప్ప మిగతా వారందరు అంతమైరి. ఈ సందర్భమున జిబ్రాయీల్ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి వారు సల్లల్లాహు అలైహి వసల్లంనకు సమాచారమందించిరి. అనుచరులు ఇట్లు తెలిపిరి. ఆ రోజు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూర్చొని వుండిరి. వారిట్లనిరి. ఓ ఖుబైబ్! వఅలైకుముస్సలాం. ఓ ఖుబైబ్ నీకు అల్లాహ్ తఆలా శాంతి ఆశీస్సులు కలుగుగాక!ఖురైష్ వారిని హతమార్చిరని అనుచరులకు తెలిపిరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇప్పుడు నేనొక ప్రకటన చేయదలచితిని. అహ్మదియ్య చరిత్ర విభాగము తమ వెబ్ సైట్ మొదలు పెట్టినారు. ఇది ఆంగ్లము, ఉర్దు ద్విభాషలలో వున్నది. నేను జుమా తర్వాత దీనిని ప్రారంభిస్తాను. ఇన్ షాఅల్లాహ్.

ఖుత్బా చివరలో హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఒక దుఃఖమైన వార్త అందినది. మన ప్రాచీన ప్రచారకులు సఫియుర్రహ్మాన్ ఖుర్షీద్ గారు 16 సెప్టెంబర్ తేదీన 75 సం॥ల వయసులో గుండె నొప్పి వలన మృతి చెందిరి. انا لله وانا اليه راجعون నేను వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతును. వీరు హజ్రత్ మౌల్వీ ఖుద్రతుల్లాహ్ సనోరి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరుల మనువడు. (కుమార్తె కుమారుడు) అల్లాహ్ తఆలా వీరిని కరుణించి, క్షమించి, వీరి స్థాయి అంతస్థులను పెంచుగాక!

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |